ప్రజలపక్షం .. విశాలాంధ్ర లక్ష్యం

విశాలాంధ్ర గవర్నింగ్ బాడీ సభ్యులు కామేశ్వరరావు

విశాలాంధ్ర-రామభద్రపురం: సుదీర్ఘమైన చరిత్ర కలిగి ప్రజలకోసమే నడపబడుతున్న పత్రిక విశాలాంధ్ర పత్రిక అని విశాలాంధ్ర గవర్నింగ్ బాడీ సభ్యులు పి కామేశ్వరరావు అన్నారు. పార్వతీపురం మన్యం జిల్లా స్టాఫ్ రిపోర్టర్ రమేష్ అధ్యక్షతన రామభద్రపురంలో ఉమ్మడి జిల్లా విలేకరుల సమావేశం ఆదివారం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న కామేశ్వరరావు విలేకరులనుద్దేశించి మాట్లాడుతూ పలు సూచనలు చేశారు. ఆర్థిక ఒడిదుడుకులను తట్టుకుని పత్రిక ముందుకు సాగడంలో విలేకరుల కృషి ఎంతోవుందని అభినందించారు. ఏడు దశాబ్దాలకు పైగా విశాలాంధ్ర పత్రిక ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చి పరిష్కారానికి కృషి చేస్తోందన్నారు. తెలుగు భాషకు పట్టం కడుతూ సాహిత్యానికి ఎనలేని కృషి చేస్తోందన్నారు. ప్రస్తుతం పత్రికా నిర్వహణ ఆర్థికంగా ఎంతో భారంగా మారిందన్నారు. అయినా సరే కరోనా సమయంలో అనేక పత్రికలలో ఉద్యోగులను తొలగించినా, విశాలాంధ్ర యాజమాన్యం మాత్రం సిబ్బందిని కొనసాగించిందన్నారు. సిబ్బంది కూడా సంస్థకు సహకరించారని తెలిపారు. విశాఖ ఎడిషన్ బ్రాంచ్ మేనేజర్ నరసింహులు మాట్లాడుతూ యాజమాన్యం నిర్దేశించిన లక్ష్యాలను పూర్తిచేసిన విలేకరులను అభినందించారు. వృత్తిపరమైన పలు సూచనలు చేశారు.ప్రజా సమస్యల ను వెలికితీయడంలో విలేకరులు క్రియాశీలకంగా వ్యవహరించా లన్నారు. సత్ఫలితాలు సాధించినవారిని యాజమాన్యం ఎప్పుడూ ప్రోత్సహి స్తుందని చెప్పారు. ఈ సందర్భంగా నిర్దేశిత లక్ష్యాలను పూర్తిచేసిన విలేకరులను ముఖ్య అతిథి కామేశ్వరరావు, బ్రాంచ్ మేనేజర్ నరసింహులు చేతులమీదుగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో విజయనగరం జిల్లా స్టాఫ్ రిపోర్టర్ నాగేంద్ర ప్రసాద్, ఉమ్మడి జిల్లా విలేకరులు పాల్గొన్నారు.

నిరుపేదల పక్షాన సీఎం వైయస్ జగన్

ఎమ్మెల్యే కడుబండి

విశాలాంధ్ర-వేపాడ : ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నిరుపేదల పక్షాన ఉండి ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందించి ఆర్థికంగా బలోపేతం చేస్తున్నారని శృంగవరపుకోట ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు అన్నారు. మండల కేంద్రమైన వేపాడ జిల్లా పరిషత్ హై స్కూల్లో ఆదివారం వైయస్సార్ క్రాంతి పథకం ఏపిఎం రొంగలి శ్రీనివాసరావు అధ్యక్షతన ఏర్పాటుచేసిన వైయస్సార్ ఆసరా సంబరాలలో ముఖ్య అతిథిగా పాల్గొని మహిళా సంఘాలకు ఆసరా చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అక్కా చెల్లెమ్మల కోసం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వైయస్సార్ ఆసరా నాల్గవవిడత నిధులు విడుదల చేయడం జరిగిందన్నారు. వేపాడ మండలంలో మొత్తం 1020 స్వయం సహాయ సంఘాలకు రూ.6కోట్ల 63లక్షలను మహిళల ఖాతాలలో జమచేశామన్నారు. మహిళలు ఎందులోనూ తీసిపోకూడదని ఆర్థికంగా సామాజికంగా ఉన్నత స్థాయిలో ఉండాలన్నదే జగనన్న లక్ష్యమన్నారు. అలాంటి ముఖ్యమంత్రిని మరల గెలిపించుకునే బాధ్యత మనందరం భుజాలపై ఉందని రానున్న ఎన్నికల్లో వైయస్సార్ పార్టీని గెలిపించేందుకు అందరూ సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ వేచలపు వెంకట చినరామునాయుడు, ఏఎంసి చైర్మన్ ముకల కస్తూరి, ఎంపీపీ దొగ్గ సత్యవంతుడు, జెడ్పీటీసీ శానపతి అప్పలనాయుడు, పిఏసిఎస్ అధ్యక్షులు మాజీ అధ్యక్షులు వేచలపు రామ్మూర్తి నాయుడు గండి శ్రీరామ్మూర్తి, మండల పార్టీ అధ్యక్షుడు మమ్ములూరి జగ్గీ బాబు సర్పంచుల సంఘం అధ్యక్షుడు నీరుజోగి వెంకటరావు, మండల జేసీఎస్ కన్వీనర్ బాజంకి శ్రీనివాసరావు, మండల యువజన అధ్యక్షుడు ఉగ్గిన శ్రీనివాసరావు, ఆయా గ్రామాల సర్పంచులు,ఎంపీటీసీలు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

జగన్ ప్రభుత్వాన్ని గద్దె దించడానికి ప్రజలు సిద్ధం

జనసేన నేత గురాన అయ్యలు

విశాలాంధ్ర-విజయనగరం టౌన్: జగన్ 'సిద్ధం' అని చెప్పడం కాదని, ఆయన్ను దించేందుకు ప్రజలే సిద్ధంగా ఉన్నారని జనసేన నేత గురాన అయ్యలు అన్నారు. ఆదివారం జీఎస్ఆర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైఎస్ జగన్ లేనివి ఉన్నట్లు తడబడకుండా అబద్ధాలు చెప్పుతున్నారని ఎద్దేవా చేశారు. జగన్‌ను ఓడించేందుకు ఎన్నికలు ఎప్పుడొస్తాయా అని ప్రజలు ఎదురు చూస్తున్నారన్నారు. రానున్న ఎన్నికల్లో టీడీపీ, జనసేన కూటమి విజయాన్ని ఎవరూ ఆపలేరని ధీమా వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి జగన్ బటన్ నొక్కుతూ ఏటా కోట్లాది రూపాయలను దోచేస్తున్నారని విమర్శించారు.జగన్ వ్యవస్థలను నిర్వీర్యం చేశారని, అన్ని వర్గాల ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆరోపించారు. విజయమ్మ ఎక్కడ ఉన్నా సురక్షితంగా ఉండాలని, వివేకానంద బలైనట్టు బలిచేస్తారన్న అనుమానాలు వున్నాయన్నారు. కేంద్రం విజయమ్మకు రక్షణ కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఎన్నికల క్షేత్రంలో మహాభారత యుద్ధమంటూ స్క్రిప్ట్ చదివిన జగన్ దుర్యోధనుడని విమర్శించారు. జగన్ చేసిన అభివృద్ధి ఏమిటో చెప్పాలని డిమాండ్ చేశారు.రాష్ట్రంలో యువతకి ఉపాధి అవకాశాలు, ఉద్యోగాలు, పరిశ్రమలు లేకుండా చేశారని ఆరోపించారు. మద్య పాన నిషేధం, సిపిఎస్ రద్దు, పోలవరం నిర్మాణం లాంటి హామీలేవీ నెరవేర్చలేదన్నారు. తండ్రి ఫోటో చూపి ఓటేయాలని అడుక్కొని, అధికారంలోకి వచ్చాక వైఎస్ఆర్ ఫోటో పక్కన జగన్ ఫోటో పెట్టారని, తరువాత వైఎస్ఆర్ బొమ్మ ని పూర్తిగా మాయంచేసి పథకాలకు జగన్ పేరు పెట్టుకోవడం శోచనీయమన్నారు. రెడ్డి సామాజికవర్గానికే అన్ని పదవులు కట్టపెట్టి...మిగిలిన కులాల నాయకులకు అన్యాయం చేశారన్నారు. జగన్ బీసీలను గుర్తించకపోవడం శోచనీయ మన్నారు. జగన్ కు నిజంగా బీసీలపై ప్రేమవుంటే విజయనగరంలో బీసీలకు ఎమ్మెల్సీ పదవి ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. విజయనగరం నియోజక వర్గం బీసీలకు కేటాయించే దమ్ముందా అని సవాల్ చేశారు. జగన్ పరిపాలన దరిద్రంగా వుందని, కాబట్టే ఏ పార్టీ ఆయనతో పొత్తు పెట్టుకోవడానికి ముందుకు రావడంలేదన్నారు. అభివృద్ధి పేరుతో వైకాపా పాలకులు దోచుకోవడం దారుణమన్నారు.గుంకలాంలో ఇళ్లలో భారీ స్కాం జరిగిందని, స్థానిక ఎమ్మెల్యే బినామీ పేర్లతో దోచుకున్నారని ఆరోపించారు. ఇతర మతాలంటే ఖాతరు లేని జగన్ ఓ శిలువ ఆకారంలో ఏర్పాటు చేసిన మ్యాట్ పై నడిచి క్రిస్టియన్ల మనోభావాలను దెబ్బతీశారని ఆరోపించారు.జిల్లాలో పొత్తుల్లో భాగంగా ఎక్కడా సీట్లు ఎవరికీ కేటాయించలేదన్నారు. పొత్తుధర్మంతో ముందుకు వెళ్తా సంయమనం పాటిద్దామని టిడిపి, జనసేన పార్టీ శ్రేణులకు సూచించారు. అవేశంతో తీసుకునే తప్పుడు ఆలోచనలు, నిర్ణయాలవల్ల ప్రజలు నష్టపోకూడదన్నారు. సీట్ల కేటాయింపు అధినేతలకు వదిలిపెట్టి, ఉమ్మడిగా కష్టపడి జగన్ రాక్షస పాలనను అంతమొంది రామరాజ్యం తీసుకువద్దామని పిలుపునిచ్చారు.

ఏం చేశావని ఓటు వేయాలి...?

- రాష్ట్రాన్ని సర్వనాశనం చేసినందుకా...

-జగన్ కు టీడీపీ జిల్లా అధ్యక్షులు కిమిడి నాగార్జున సూటి ప్రశ్న

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : వైకాపా ప్రభుత్వాన్ని గద్దె దించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని తెదేపా జిల్లా అధ్యక్షులు కిమిడి నాగార్జున అన్నారు. భీమిలిలో జరిగిన వైకాపా ఎన్నికల శంఖారావ సభలో ముఖ్యమంత్రి జగన్ చేసిన వ్యాఖ్యలు హాస్యాస్పదంగా ఉన్నాయన్నారు. ఆదివారం నగరంలోని పార్టీ జిల్లా కార్యాలయం అశోక్ బంగ్లాలో మీడియాతో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలోని ప్రజలంతా వైకాపాకే ఓటు వేయాలని జగన్ అంటున్నారని, సభకు వచ్చిన వారంతా సైనికులంటనీ.. అసలు రాష్ట్రంలోని ప్రజలు ఈ ముఖ్యమంత్రిని గద్దె దించేయాలనీ ఎప్పుడో నిర్ణయించుకున్నారని చెప్పారు. ఏం చూసి జగన్ కు ఓటు వేయాలని ప్రశ్నించారు. ఆయన వల్ల రాష్ట్రం సర్వనాశనం అయ్యిందన్నారు. "మేం గ్రామాల్లోకి వెళ్తున్న సందర్భంలో ప్రజలు ఇళ్లల్లో ఉంటున్నా చీకట్లోనే ఉంటున్నారని. వారిని అడిగితే.. లైట్ వేస్తే చాలు రూ.3 వేలు కరెంటు బిల్లు వస్తుందని . అందుకనే భయపడి ఇళ్లల్లో లైట్లు కూడా వేసుకోవడం లేదని చెబుతున్నార"ని నాగార్జున వివరించారు. మద్యపాన నిషేధం అని చెప్పిన జగన్.. ఆ మాట తప్పి, నిషేధం చేయకపోగా కల్తీ మద్యం ఇస్తున్నారని తెలిపారు. కల్తీ మద్యం తాగి ఎంతోమంది అనారోగ్యం పాలవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. వారి జేబులకు, హార్టుకు కూడా చిల్లులు పెడతావా? అని ప్రశ్నించారు. నేడు గ్రామాలకు కూడా గంజాయి విస్తరించిందని.. స్కూల్ పిల్లలకు కూడా లభ్యమవుతోందని తెలిపారు. "ఈ రకమైన పరిస్థితి మన సమాజంలో గతంలో ఉండేదా అని ప్రశ్నించారు ఉద్యోగులకు సకాలంలో జీతం ఇవ్వలేకపోతున్నావు.. రైతుల నుంచి ధాన్యం. సేకరించడంలో వైఫల్యం ఈ ప్రభుత్వం చెందిందన్నారు. నిరుద్యోగులకు ఉపాధి కల్పించడం లేదని. జిల్లాలోని ఏ నియోజకవర్గంలోనూ మౌలిక వసతులు లేవని ఎందుకు మీకు ఓటు వేయాలి అని ప్రశ్నించారు. బీసీ వర్గాలకు తగిన గౌరవం దక్కకనే మీ పార్టీ నుంచి ఎమ్మెల్యేలు దూరమవుతున్నారని గుర్తు చేశారు. కార్యక్రమంలో తెదేపా విజయనగరం నియోజకవర్గం ఇన్చార్జి పూసపాటి అదితి గజపతిరాజు, ప్రసాదులు వరప్రసాద్ ,కంది మురళి, కర్రోతు నరసింగరావు తదితర తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

29, 30 తేదీల్లో మంత్రి బొత్స సత్యనారాయణ జిల్లా పర్యటన

వైఎస్ఆర్ ఆసరా పంపిణీల్లో పాల్గొననున్న మంత్రి

విశాలాంధ్ర-విజయనగరం: రాష్ట్ర విద్యా శాఖ మంత్రి బొత్స సత్యనారాయణ సోమ, మంగళవారాల్లో జిల్లాలో పర్యటించనున్నారు. మంత్రి సోమవారం ఉదయం 10 గంటలకు చీపురుపల్లి కనక దుర్గమ్మ ఆలయం వద్ద ఉన్న మైదానంలో వై ఎస్ ఆర్ ఆసరా మొత్తాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొంటారు. మంగళవారం ఉదయం 10 గంటలకు గుర్ల ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో వై ఎస్ ఆర్ ఆసరా మొత్తాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొంటారు. అదే రోజు సాయంత్రం విజయవాడ బయలుదేరి వెళ్తారు.

కోళ్ల దంపతులను పరామర్శించిన

కేంద్ర మాజీ మంత్రి అశోక్ గజపతిరాజు

విశాలాంధ్ర-లక్కవరపుకోట: స్వర్గీయ మాజీ మంత్రి కోళ్ల అప్పలనాయుడు భార్య పైడితల్లమ్మ ఈనెల 26వ తేదీన స్వర్గస్తులైన కారణంగా ఆదివారం ఎస్ కోట మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి, దంపతులు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి కేబీపీ రాంప్రసాద్, కుటుంబ సభ్యులను కేంద్ర మాజీ మంత్రి పూసపాటి అశోక్ గజపతిరాజు , పలువురు రాజకీయ ప్రముఖులు కోళ్ల కుటుంబాన్ని కలిసి పరామర్శించి మనోధైర్యం చెప్పి ఓదార్చారు అనంతరం పైడితల్లమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు ఎంపిటిసిలు తదితరులు పాల్గొన్నారు.

31న సీతం కళాశాలలో రీజినల్ జాబ్ మేళా

కరపత్రం ప్రారంభించిన మంత్రి బొత్స

విశాలాంధ్ర-విజయనగరం టౌన్: ఏపీ నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఈ నెల 31న ఉత్తరాంధ్ర లో విజయనగరం లో ఉన్న సీతమ్ ఇంజనీరింగ్ కళాశాలలో రీజినల్ జాబ్ మేళా నిర్వహించునట్లు రాష్ట్ర విద్యా శాఖ మంత్రి బొత్స సత్య నారాయణ, ఆంధ్ర విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సెలర్ ప్రొఫెసర్ పి. వి.జి .డి . ప్రసాద్ రెడ్డి, సీతమ్ ఇంజనీరింగ్ కళాశాల డైరెక్టర్ డాక్టర్.మజ్జి శశిభూషణరావు తెలియజేసారు. 87 బహుళజాతి కంపెనీలతో రీజినల్ జాబ్ మేళా కరపత్రాన్ని మంత్రి బొత్స సత్యనారాయణ ఆవిష్కరించారు. ఈ రీజినల్ జాబ్ మేళా లో ఐటీ సెక్టార్, ఫార్మా, మెన్ఫాక్చరింగ్, ఆటోమొబైల్, బ్యాంకింగ్ మరియు ఫైనాన్స్,టూరిజం హాస్పిటాలిటీ, రిటైల్, మార్కెటింగ్, లాజిస్టిక్స్, రిటైల్ జ్యువలరీ ల నుండి సుమారుగా 5892 ఖాళీల భర్తీకి నిర్వహిస్తున్నామని, ఈ అవకాశాన్ని ఉత్తరాంధ్ర లో ఉన్న ఆరు జిల్లాలో ఉన్న యువత సద్వినియోగం చేసుకోవాలని తెలియజేసారు.ఈ రీజినల్ జాబ్ మేళా కు పదవతరగతి నుండి పీజీ వరుకు చదువుకొని ఉన్న నిరుద్యోగ యువతీయువకులు హాజరు కావాలని, స్పాట్ రిజిస్ట్రేషన్ కూడా ఉందని తెలియజేసారు. ఎంపికైన అభ్యర్థులు కు విశాఖపట్నం,ఆంధ్రప్రదేశ్, తెలంగాణ లో ఉద్యోగం ఉంటుందని, అభ్యర్థుల స్కిల్ బట్టి 15, 000 నుండి 60 000 వేల వరుకు వేతనాలు ఉంటాయని, బుధవారం ఉదయం 9 గంటలకు ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రీజినల్ స్కిల్ డెవలప్మెంట్ అధికారి రోహిణి,విజయనగరం జిల్లా స్కిల్ డెవలప్మెంట్ అధికారి గోవిందరావు, విశాఖపట్నం జిల్లా స్కిల్ డెవలప్మెంట్ అధికారి సాయి కృష్ణ చైతన్య, ప్లేసెమెంట్ అధికారులు రమేష్, భాస్కర్ లు పాల్గొన్నారు.

హోరా హోరీగా సాగిన ఆడుదాం ఆంధ్ర, కబడ్డీ, క్రికెట్ పోటీలు

విశాలాంధ్ర-శృంగవరపుకోట : శృంగవరపుకోటలో పురుషుల కబడ్డీ సెమి ఫైనల్స్, ఫైనల్స్ పోటీలను డాక్టర్ వరలక్ష్మి సీబీఎస్ఈ పాఠశాల క్రీడా మైదానంలో ఆదివారం హెరాహెూరీగా సాగాయి. ఈ పోటీల్లో ఎస్.కోట ప్రథమ స్థానంలోనూ, ఎల్.కోట ద్వితీయ, కొత్త వలస తృతీయ స్థానం సాధించాయని శృంగవర పుకోట మండల కోఆర్డినేటర్ డాక్టర్ పొట్నూరు శ్రీరాములు తెలిపారు. ఫైనల్ మ్యాచ్ కు అతిధులుగా ఇందుకూరి అశోక్ రాజు మాస్టారు, డాక్టర్ వరలక్ష్మి ఫిజికల్ ఎడ్యుకేషన్ కాలేజ్ ప్రిన్సిపల్ భార్గవ్ క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. ఎస్.కోట ప్రభుత్వ మైదానంలో క్రికెట్ పోటీలు అత్యంత రసవత్తరంగా సాగుతున్నాయి. మొదటగా జామి- వేపాడ మండలాల మధ్య జరిగిన మ్యాచులో జామి విజయం సాధించింది. రెండవ మ్యాచులో కొత్తవలస-ఎల్.కోట జట్ల మధ్య జరిగిన మ్యాచులో కొత్తవలస విజయం సాధించాయని శ్రీరాములు వెల్లడించారు. 29వ తేదీ ఉదయం మిగిలిన పురుషుల క్రికెట్ పోటీలు ఉదయం 9 .30 గంటలకు ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల ఎస్.కోట క్రీడా మైదానంలో ప్రారంభమవుతాయని వివరించారు.

ఆసరా బహిరంగ సభను జయప్రదం చేయాలి

విశాలాంధ్ర-నెల్లిమర్ల: నెల్లిమర్లలో థామస్ పేట ఫుట్‌బాల్ మైదానంలో ఈనెల 30న ఆసరా బహిరంగ సభను విజయవంతం చేయాలని నెల్లిమర్ల నగర పంచాయతీ వైసిపి అధ్యక్షులు చిక్కాల సాంబశివరావు కోరారు. వైస్ చైర్మన్ సముద్రపు రామారావుతో సభస్థలాన్ని ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా చిక్కాల మాట్లాడుతూ ఈ సభకు ముఖ్య అతిథితులుగా ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు, జిల్లాపరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, ఎంపీ బెల్లాన చంద్రశేఖరరావు, ఎమ్మెల్సీ పెనుమత్స సురేష్ బాబు హాజరు కానున్నట్లు చెప్పారు. ఈ సభకి నెల్లిమర్ల నగరపంచాయతీ, రూరల్ మండలం నుంచి 20 వేలు మంది హాజరు కానున్నట్లు చెప్పారు. సభకి హాజరైన వారికి ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు భోజన ఏర్పాటు చేస్తారని చెప్పారు. సమావేశంలో కౌన్సిలర్ చిక్కాల సంతోష్ కుమార్, జెసిఎస్ కన్వీనర్ మజ్జి గణేష్, కార్పొరేషన్ డైరెక్టర్లు మద్దిలవాసు, నౌపాడ శ్రీనివాసరావు, నాయకులు లెంక గోవింద్ పాల్గొన్నారు.

నడిమికెళ్ళలో జగనన్న ఆరోగ్య సురక్ష

విశాలాంధ్ర-పార్వతీపురం: రెండో విడత జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం జిల్లాలో వారానికి రెండురోజుల పాటు కేటాయించిన గ్రామ సచివాలయంలో నిర్వహిస్తున్నట్లు జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టరు జగన్నాథరావు తెలిపారు.జిల్లాలోని వీరఘట్టం మండలం నడిమికెళ్ళలో శనివారం జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎం జగన్నాథరావు సందర్శన చేశారు. ఈశిబిరం ద్వారా 2799మందికి తనిఖీలు నిర్వహించామన్నారు. 1355స్పెషలిష్టు వైద్యులు చూడగా,1444 మందిని సాధారణ వైద్యులు చూసారని తెలిపారు. ఈకార్యక్రమంలో మండల,సచివాలయం అధికారులు, ప్రజా ప్రతినిధులు,వైద్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.రోగులు, ప్రజలు జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

శంబర జాతరలో ఆర్టీసీకి 7 లక్షల ఆదాయం

జిల్లా ప్రజా రవాణా అధికారి సుధాకర్

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్: ఇటీవల జరిగిన శంబర పోలమాంబ జాతరకు సంబంధించి ప్రత్యేక బస్సు సర్వీసులు నడపడంతో ఆర్టీసీకి 7 లక్షల 77, వేల 505 రూపాయలు ఆదాయం సమ కూరిందని జిల్లా ప్రజా రవాణా అధికారి టీవీఎస్ సుధాకర్ తెలిపారు. జిల్లాలోని పార్వతీపురం పాలకొండ సాలూరు డిపోల నుంచి మొత్తం 57 ప్రత్యేక బస్సు సర్వీసులను జాతర నిమిత్తం నడపడం జరిగిందన్నారు. ఆర్టీసీపై నమ్మకం ఉంచి ఆర్టీసీకి అధిక ఆదాయాన్ని తెచ్చిపెట్టిన ప్రజలకు సిబ్బందికి ఆయన ధన్యవాదాలు తెలియజేశారు.

బోటు రామకృష్ణకు భారత సేవారత్న పురస్కారం

విశాలాంధ్ర-బెలగాం : పార్వతీపురం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మేనేజింగ్ కమిటీ సభ్యులు, పార్వతీపురం కళింగ వైశ్య సంఘం సభ్యులు, వినియోగదారుల పరిరక్షణ కమిటీ కోశాధికారి బోటు రామకృష్ణకు విశాఖపట్నం తాసుబెల్లి ఫౌండేషన్ చైర్మన్ శంకర్ నాయుడు చేతుల మీదుగా భారత సేవా రత్న పురస్కారం అందజేశారు. రామకృష్ణ మరెన్నో మంచి సేవా కార్యక్రమాలు చేయాలని, ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారికి 98 సార్లు రక్తదానం చేసి, రక్తదానంపై అవగాహన కల్పిస్తూ చాలా రక్తదాతలతో రక్తదానం చేయిస్తున్నారని తెలియజేశారు.

మొండెంఖల్ లో టీడీపీ ఇంటిగ్రేటెడ్ శిక్షణ

విశాలాంధ్ర-కురుపాం: తెలుగుదేశం పార్టీ అధిష్టానం సూచనల మేరకు మండలం లోని మొండెం ఖల్ లో కేడర్ కు ఇంటిగ్రేటెడ్ శిక్షణ కార్యక్రమం మాజీ జిల్లా పరిషత్ కోఆప్సన్ మెంబర్ రంజిత్ కుమార్ నాయకో ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆదివారం క్లష్టర్ 2లో నిర్వహించిన శిక్షణ కు ఐటిడిపినాయకులు పవన్,భరత్ , అరుణ్ లు నాయకులు, కార్యకర్తలు కు శిక్షణ ఇచ్చారు.బూత్ ఇన్చార్జి లు , క్లష్టర్ ఇన్చార్జి లు పాల్గొన్నారు.

సీతమ్మపేట దరి అడలి వ్యూపాయింట్ కు టెండర్లు ఆహ్వానం

ఫిబ్రవరి 7 వరకు టెండర్లు స్వీకరణ

విశాలాంధ్ర-పార్వతీపురం : పార్వతీపురం మన్యంజిల్లాలోని సీతంపేటమండలం అడలివద్దగల రెస్టారెంట్, క్యాంపింగ్ టెంట్లు, వ్యూపాయింట్ లకు టెండర్లు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా పర్యాటక మండలి చైర్మన్ మరియు జిల్లాకలెక్టరు నిశాంత్ కుమార్ తెలిపారు.ఆదివారం ఆయన ఒక ప్రకటనను విడుదల చేశారు. అడలివద్ద 1.34 ఎకరాల విస్తీర్ణంలో రెస్టారెంట్, క్యాంపింగ్ టెంట్లు, వ్యూపాయింట్ ల స్థలం ఏర్పాటు చేశామని చెప్పారు. పర్యాటక ప్రదేశాలలో రెస్టారెంట్, క్యాంపింగ్ టెంట్లు, వ్యూ పాయింట్ నిర్వహణలో కనీసం మూడు సంవత్సరాలు అనుభవం కలిగి ఆసక్తిగల వ్యక్తులు, సంస్థల నుండి బిడ్స్ కోరుతున్నామని చెప్పారు. సంవత్సర కనీస అద్దె రూ.25 లక్షలుగా నిర్ణయించడం జరిగిందని చెప్పారు. జిల్లా పర్యాటక సాంస్కృతి అధికారి (జిల్లా కలెక్టరు కార్యాలయం) కార్యాలయంలో, కార్యాలయపు పనిదినాలలో జనవరి 29 నుండి ఫిబ్రవరి 7వరకు ఉదయం 11 గంటల నుండి సాయంత్రం 3 గంటల వరకు దరఖాస్తు ఫారాలను పొందవచ్చని తెలిపారు.టెండరు షెడ్యూల్ ఫారాలను రూ.2,500/- ను జిల్లా కలెక్టరు మరియు చైర్మన్, డిటిసి, పార్వతిపురం మన్యం జిల్లా పేరున డిడి చెల్లించి పొందాలని ఆయన స్పష్టం చేశారు. ఫిబ్రవరి 7వతేదీ సాయంత్రం 4 గంటల వరకు టెండరు షెడ్యూల్ ఫారాలను స్వీకరించడం జరుగుతుందన్నారు. అదే రోజు టెండర్లు ఓపెన్ చేయడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. టెండరు వేయుటకు కావలసిన అర్హతలు, నిర్వహణ నియమావళి, వార్షిక లీజు తదితర అంశాలకు వెబ్ సైట్ ను చూడవచ్చని సూచించారు. టెండరు రద్దు పరుచుటకు, మార్పులు చేర్పులు చేయు పూర్తి అధికారం జిల్లా కలెక్టరు మరియు చైర్మన్, డిటిసికి ఉందనివివరించారు. పూర్తి వివరాలకు జిల్లా పర్యాటక మరియు సాంస్కృతి అధికారిని నేరుగా లేదా ఫోన్ నెంబరు 89191 68306 లో సంప్రదించవచ్చన్నారు.

ప్రాక్టికల్స్ పేరుతో అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి : ఏఐఎస్ఎఫ్



విశాలాంధ్ర-బెలగాం : ప్రాక్టికల్స్ పేరుతో అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న విద్యాసంస్థలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ (అఖిల భారత విద్యార్థి సమాఖ్య) ఉమ్మడి జిల్లా సహాయ కార్యదర్శి బి. రవికుమార్ డిమాండ్ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటర్మీడియట్ మరియు ఒకేషనల్ విద్యాసంస్థల్లో ప్రభుత్వం నిర్దేశించిన ఫీజు కన్నా అధిక మొత్తంలో వసూలు చేయడం అన్యాయమన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన రుసుము 800o1 roo810 కాగా అనేక విద్యాసంస్థలు పరీక్షల ఫీజు 850 నుంచి 1500 వరకు అలాగే ప్రాక్టికల్ పేరుతో 1000 నుంచి 2000 వరకు వసూలు చేయడం అన్యాయమన్నారు. విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి జలగల్లాగా డబ్బులు గుంజుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రాక్టికల్స్ నిబద్ధతతో జరిపితే ప్రాక్టికల్ ఫీజు ఎందుకు వసూలు చేస్తున్నారని ప్రశ్నించారు. తక్ష ణమే విద్యా శాఖ అధికా రులు స్పంది ంచి ప్రత్యేక కమిటీ ని ఏర్పా టు చేసి తగు చర్య లు తీసుకో వాలని కోరారు. లేనియెడల విద్యార్థులతో కలసి ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎఐఎస్ఎఫ్ నాయకుల్ను పాల్గొన్నారు.

సమ్మె ఒప్పంద జీవోలను వెంటనే విడుదల చేయాలి

మున్సిపల్ వర్కర్స్ & ఎంప్లాయిస్ యూనియన్ డిమాండ్

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్: రాష్ట్రంలో 16 రోజులు జరిగినటువంటి మున్సిపల్ కాంట్రాక్టర్ ఔట్సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలపై సమ్మె సందర్భంగా చేసిన ఒప్పందాలకు వెంటనే జీవోలు విడుదల చేయాలని ,ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఆదివారం జరిగినవిలేకరుల సమావేశంలో ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూని యన్ జిల్లా కార్యదర్శి ఎన్ వై నాయుడు మాట్లాడారు. సమ్మె విరమించి 15 రోజులు గడుస్తున్న రాష్ట్ర ప్రభుత్వం నేటికీ చేసుకున్న ఒప్పందాలకు జీవోలు కిందకు జారీ చేయడంలో జాప్యం చేస్తుందని, అనేక జీవోలు ఇంకా ఫైనాన్స్ డిపార్ట్మెంట్లో ఉండడంవల్ల సమ్మె కాలపు జీతం ఇవ్వడంలో జాప్యం జరుగుతుందని, డ్రైవర్లకు 24,500 వేతనానికి ,దహన సంస్కార ఖర్చులు 20000 చెల్లింపుకు ,డ్యూటీలో ఉంటూ చనిపోయిన వారికి ఇచ్చే నష్టపరిహారంకు ,పర్మనెంట్ సిబ్బందికి బకాయి సరెండర్ లీవ్ లో చెల్లింపుకు ,స్కూల్ పేపర్లను కనీస వేతనం పెంచుతూ 23% వేతనాలు పెంచేందుకు అంగీకరించిన జీవోను వెంటనే విడుదల చేయాలని ,రేపు పార్వతీపురం మన్యం జిల్లా పరిధిలో మున్సిపల్ ఆఫీసుల వద్ద ఆందోళనలో చేయనున్నామని, ఇంజనీరింగ్ కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం నియమించిన తొమ్మిది మంది కమిటీ వెంటనే పని ప్రారంభించి, స్కిల్డ్ సొసైటీ ద్వారా వేతనాలు అమలుపరిచే ప్రక్రియను ప్రారంభించాలని ,దాని కోసం ఎమ్మెల్యేలకు వినతిపత్రం ఇచ్చే కార్యక్రమాన్ని చేపడుతున్నామని ,క్లాప్ ఆటో డ్రైవర్లు సమస్యలపై ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం సమావేశం వేసి సమస్య పరిష్కరించాలని ,లేకుంటే మరో పోరాటానికి సిద్ధపడతామని తెలిపారు. సిఐటియు జిల్లా అధ్యక్షులు పి రమణారావు, కోశాధికారి జీవి రమణ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సమ్మె విరమింప చేసినాడు ఉన్న శ్రద్ధ, సమస్యలకు జీవోలు ఇవ్వడంలో కనిపించడం లేదని, ప్రభుత్వం చిత్త శుద్ధిమాటల ద్వారా కాకుండా, చాతల ద్వారా చూపించి నిరూపించుకోవాలని ,లేకుంటే కార్మికులు చేపట్టే ఆందోళనకు ప్రభుత్వం బాధ్యత అవుతుందని తెలిపారు . రాష్ట్రంలో చేపట్టినటువంటి 16 రోజుల సమ్మె అనుభవాలను కార్మికులకు ఉద్యోగులకు వివరిస్తూ ముద్రించిన ప్రచార పత్రాన్ని పత్రికా విలేకరుల సమావేశంలో నాయకులు విడుదల చేసారు. ఈ కార్యక్రమంలో సిఐటీయు జిల్లా అధ్యక్షులు దావాల రమణారావు, కోశాధికారి గొర్లి వెంకటరమణ, సాలూరు కమిటీ అధ్యక్ష ,కార్యదర్శులు శంకర్రావు, రాముడు పార్వతీపురం కమిటీ అధ్యక్ష కార్యదర్శులు, సింహాచలం, శివ పాలకొండ కమిటీ అధ్యక్షులు సంజీవి, శ్రామిక మహిళా సంఘం జిల్లా కన్వీనర్ టి.ఇందు,కో కన్వీనర్ జి స్వప్న పాల్గొన్నారు.

ఘనంగా జరిగిన 4వవిడత వైయస్సార్ ఆసరా నిధులు పంపిణీ

పెద్దఎత్తున హాజరయిన మహిళలు

మహిళలకు వైఎస్సార్సీపీ ప్రభుత్వం పెద్దపీట: ఎమ్మెల్యే జోగారావు

విశాలాంధ్ర-సీతానగరం: వైఎస్సార్సీపీ అధినేత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి మహిళా పక్షపాతని, గత ఎన్నికల సమ యంలో నవరత్నాలలో ఇచ్చిన హామీ మేరకు నాలుగు విడతలుగా వైఎస్సార్ ఆసరా ద్వారా రుణాలు తీసుకున్న అక్కాచెల్లెమ్మలను ఆదుకున్నారు ఎమ్మెల్యే అలజింగి జోగారావు తెలిపారు.ఆదివారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో వెలుగు ఆధ్వర్యంలో నాలుగవ విడత ఆసరా నిధులు పంపిణీ కార్యక్రమం జరగగా ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే అలజింగి జోగారావు పాల్గొ న్నారు. జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభం చేశారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో స్వయం సహాయక సంఘాల సభ్యులను ఉద్దేశించి మాట్లాడారు. గత ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు డ్వాక్రా మహిళలు 2019 ఏప్రిల్ 11కు ముందుకవాడుకున్న కోట్లాది రూపాయల రుణాలను నాలుగు విడతలుగా చెల్లించిన ఘనత వైఎస్సార్సీపీ అధినేత వైఎస్ జగన్మోహన్రెడ్డి కే దక్కుతుందన్నారు. ఇంతవరకు మూడు విడతులగా అందజేసిన ఆసరా నిధులను నేడు నాల్గవ విడత ఆసరా క్రింద 1140మహిళా సంఘాలకుచెందిన 13వేల 204 మంది వెలుగు సంఘాల సభ్యులకు 6కోట్ల 86లక్షల46వేల 827రూపాయలు చెక్కును ఆయన చేతులమీదుగా మహిళ సంఘాల నాయకులకు, సభ్యులకు అందజేశారు. ఈ సందర్భగా వైఎస్ జగన్మోహన్రెడ్డి చిత్రపటానికి వారంతా కలిసి పాలాభిషేకంను చేశారు.ఈకార్యక్రమంలోఎంపిపి బలగ రవనమ్మ శ్రీరాముల నాయుడు, జడ్పీటిసి మామిడి బాబ్జి, మండల వైఎస్సార్సీపీ అధ్యక్షుడు బొంగు చిట్టిరాజు, వైస్ ఎంపిపి సూర్యనారాయణ, పార్వతీపురం పట్టణ అధ్యక్షులు కొండపల్లి బాలకృష్ణ,సర్పంచ్ తేరేజమ్మ, ఎంపీటిసిలు ఎస్ గౌరీ కిరణ్, బురిడి కుసుమ కుమారి సూర్యనారాయణ, దాసరి నాగరత్నం, ఆర్వీ పార్థసారథి,వెలుగు ఏపిఎం తేలు శ్రీరాములు నాయుడు, మండల మహిళా సమైక్య అధ్యక్షరాలు గొడబ ప్రమీల,శ్రీదేవి, సూర్యుడమ్మ, వెలుగు సీసిలు కోటేశ్వర రావు, సత్యం నాయుడు,ఆనందరావు, మోహనరావు, వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు, ,నాయకులు, 41గ్రామైఖ్య సంఘాల నాయకులు,మహిళా సంఘాల సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.సభకు ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే జోగారావును పూలుజల్లి ఘన స్వాగతం పలికారు. ఐదువేల మందికి పైగా మహిళలు వైఎస్సార్ ఆసరా కార్యక్రమానికి రావడం గమనార్హం.

చంద్రబాబు మాయమాటలు నమ్మి మోసపోవద్దు

డిప్యూటీ సీఎం రాజన్న దొర

విశాలాంధ్ర-పాచిపెంట : చంద్రబాబు పవన్ కళ్యాణ్ మోసగాడు వేసగాడు కలిసి బూటకపు మాటలను ప్రజలు నమ్మి మోసపోవద్దని డిప్యూటీ సీఎం గిరిజన శాఖ మాత్యులు పీడిక రాజన్న దొర ప్రజలకు హితవు పలికారు. మండల కేంద్రమైన పాచిపెంట జూనియర్ కళాశాలలో ఆదివారం ఏర్పాటు చేసిన వైయస్సార్ ఆసరా కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి. వైయస్ జగన్మోహన్ రెడ్డి ఎన్నికలకు ముందు పాదయాత్రలో ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు ప్రకారం చెప్పినవన్నీ అధికారంలోకి వచ్చిన తదుపరి ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు అందజేసిన విషయము ప్రజలు తెలుసుకొని మంచి చేసిన సీఎం జగన్మోహన్ రెడ్డికి ఆదరించి తమ అమూల్యమైన ఓటు ముద్రను ఫ్యాను గుర్తుపై వేయాలని ఆయన మహిళలను కోరారు. జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చినప్పటి నుండి మహిళలకు అనేక సంక్షేమ పథకాలు బ్యాంకుల ద్వారా పిల్లలకు ప్రజలకు అందజేశారని ఒకసారి తమ ఇంట్లో చదువుకున్న బిడ్డలతో తమ ఎకౌంట్లో ఎంతెంత ప్రతి ఏటా మొత్తం వేశారోచూసుకొని గతంలో తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో ఎంతవరకు ప్రజలకు మహిళలకు ఇచ్చిన హామీలు అమలు చేశారా అనేది ఒకసారి గమనించినట్లయితే ఎవరు అభివృద్ధి చేశారు వారికి అలాగే రాష్ట్రంలో ఆదరించి మీ యొక్క తమ అమూల్యమైన ఓటును వేయాలని పీడిక రాజన్న దొర మహిళలను కోరారు. అలాగే రాష్ట్రంలో 7 లక్షల98 వేల మహిళలకు సంబంధించి 395 సెల్ఫ్ హెల్ప్ గ్రూపులో ఉన్నాయని వీరిలో ఏడు కోట్ల 8 లక్షల 94 వేలు 169 మందికి సభ్యులు ఉన్నారని ఈ నాలుగు విడతల్లో 25 .570 కోట్లు రూపాయలు పంపిణీ సీఎం జగన్మోహన్ రెడ్డి పంపిణీ చేశారని ఆయన అన్నారు. 84 గ్రూపులకు నాలుగు విడతల్లో 12.56 కోట్లు రూపాయలు మహిళలకు అందజేశామని ఆయన అన్నారు. మహిళలు తమ అక్క చెల్లెమ్మలకు తీసుకున్న రుణము భారం కాకూడదని ఉద్దేశంతో వారికి ఇచ్చిన హామీలు ప్రకారము జగన్ మోహన్ రెడ్డి , నాలుగు విడతల్లో అకౌంట్లో జమ చేశారని ఆయన అన్నారు. భారతదేశంలో ఏ ఒక్క ముఖ్యమంత్రి అమలు చేయనీ సంక్షేమ పథకాలను అమలు చేసి న ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని అన్నారు. ప్రజలకు ఈ ఐదు సంవత్సరాలలో చేసిన మేలును ఏ ఒక్కరూ మరకూడదని ఆయన అన్నారు. తెలుగుదేశం నాయకులు లేనిపోని మాటల చెప్పి ప్రజలను తప్పుతో పట్టిస్తున్నారని వారి మాటలు నమ్మితే నట్టేట ముంచడమే తప్ప ప్రజలకు ఏ మేలు జరగదని మహిళలకు గుర్తు చేశారు. మరొకసారి మీ ఆదరభిమానాలతో పాటు

మీ దీవెనలు జగన్మోహన్ రెడ్డికి అవసరమని వచ్చే ఎన్నికల్లో ఆయనకు మీ ఎమ్మెల్యేకు రాజన్న దొరకు మెజార్టీతో గెలిపించాలని అభిప్రాయ పడ్డారు. 2014 ఎన్నికల ప్రజలకు ఇచ్చిన వాగ్దానం మరిచి అక్కాచెల్లెళ్లకు మోసం చేసిన చంద్రబాబు నాయుడును నమ్మొద్దని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమానికి విచ్చేసిన డిప్యూటీ సీఎం రాజన్నకు గ్రూప్ సభ్యులు బ్రహ్మరథం పెట్టి పాటలు డాన్సులు నృత్యంతో ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమం మండల పరిషత్ అధికారి లక్ష్మీకాంత్ వైయస్సార్ క్రాంతి పథకం ఏపీఎం ఆధ్వర్యంలో జరిగింది. ఆహ్లాదకరమైన వాతావరణంలో ఈ కార్యక్రమం ఏపిఎం జయ కుమార్ ఆధ్వర్యంలో గ్రాండ్ సక్సెస్ అయ్యింది. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బి ప్రమీల జిల్లా వైస్ చైర్మన్ కే సింహాచలము వైఎస్ఆర్ పార్టీ నాయకులు జి ముత్యాల నాయుడు జిల్లా వైయస్సార్ పార్టీ నాయకులు డోల బాబ్జి ఎంపీపీ ప్రతినిధి వీరమనాయుడు మండల వైస్ ఎంపీపీలు రవీంద్ర నారాయణమ్మ లు ఎంపీటీసీ సభ్యులు దండి ఏడుకొండలు కోటికి పెంట సర్పంచ్ , ఐ అప్పలనాయుడు , మాజీ సర్పంచ్ మోసూరు జి రాము వివిధ గ్రామాలకు చెందిన సర్పంచులు ఎంపీటీసీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు. ...

గేదెల వీధి చుట్టూ అపరిశుభ్రత పరిస్థితులు..

- పారిశుధ్య కార్మికులు రాక చెత్తను కాల్చుతున్న వైనం
- ఆందోళన వ్యక్తంచేస్తున్న స్థానిక సాయి నగర్, గేదెలవీధి ప్రజలు

విశాలాంధ్ర-శృంగవరపుకోట: శృంగవరపు కోట మేజర్ పంచాయతీ సాయి నగర్ పరిధిలో ఉన్న గేదెల వీధి పరిసర ప్రాంతాలు చాలా అపరిశుభ్రంగా ఉండటంతో స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పంచాయతీ పారిశుధ్య కార్మికులు చెత్త చెదారాలను రోజువారీ సమీకరించేందుకు రావటం లేదని, దీని కారణంగా ఎవరికి వారే చెత్త చెదారాలను ప్రోగు చేసి వాటిని అప్పుడప్పుడు కాల్చుతున్నారు. ఈ విధంగా వీధి పరిసరాల్లో చెత్తను కాల్చడం వలన వచ్చే పొగ ద్వారా ఇళ్లల్లో నివసిస్తున్నటువంటి ప్రజలు చాలా అనారోగ్య పరిస్థితులకు గురవుతున్నామని వాపోతున్నారు. ఇక ఇళ్ల నుండి వచ్చే మురుగు నీరు ఒకే చోటన కేంద్రీకృతమై దోమలు స్వైరవిహారం చేస్తుండటం వల్ల నిద్రకు దూరమయ్యే పరిస్థితులు నెలకొంటున్నాయని ఆరోపిస్తున్నారు. అలాగే ఇతరత్రా పురుగులు, దుర్గంధం వెదజల్లుతున్న కారణంగా ప్రజలు అనారోగ్య పరిస్థితులకే కాకుండా భయానికి గురవుతున్నారని ఈ సందర్భంగా గేదెల వీధి పరిధిలోని సాయినగర్ ప్రజలు స్పష్టంచేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత పంచాయతీ అధికారులు పారిశుధ్య సిబ్బందిని ఆదేశించడం ద్వారా రోజువారి చెత్తాచెదారాన్ని సమీకరించే చర్యలు తీసు కోవటంతో పాటు మురుగు నీరు నిల్వ లేకుండా చర్యలు చేపట్టాలని స్థానిక గేదెల వీధి, సాయినగర్ ప్రజలు కోరుతున్నారు.

శ్రీరామతీర్థం సేవాసంఘం సేవలు అమోఘం

విశాలాంధ్ర-నెల్లిమర్ల: శ్రీ రామతీర్థం సేవాసంఘం సేవలు అమోఘమని ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ నియోజకవర్గ ఎమ్మెల్సీ పాకలపాటి రఘువర్మ తెలిపారు. విజయనగరంలో శ్రీరామతీర్థం సేవాసంఘం సర్వసభ్య సమావేశం ఆదివారం నిర్వహించారు. సమావేశంలో సంఘం అధ్యక్షులు రేగాన గోవిందరావు మాట్లాడుతూ రామతీర్థం పరిసర ప్రాంతంలో సంఘం తరుపున సేవా కార్యక్రమాలు నిర్వహించినట్లు చెప్పారు. భవిష్యత్తులో రామతీర్థం దేవస్థానం ప్రాశస్త్యం జగద్విదితం కావడానికి కృషి చేస్తామని చెప్పారు. కార్యదర్శి సుదర్శనం విజయకుమార్ వార్షిక నివేదికను భవిష్యత్తులో నిర్వహించనున్న సేవా కార్యక్రమాల కోసం వివరించారు. ఈ సందర్భంగా ఆయోధ్యలోని బాల రాముడు ప్రాణ ప్రతిష్ట సందర్భంగా సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన శోభయాత్రకు సహకారమందించిన బడాన రాజశేఖర్ ని ఎమ్మెల్సీ రఘువర్మ దుశ్శాలువతో సత్కరించారు. సర్వసభ్య సమావేశంలో పాల్గొన్న సభ్యులు పాత కార్యవర్గాన్ని ఏక గ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు బాలాజీ, కార్యనిర్వాహక అధ్యక్షులు సముద్రపు ంా వ ా ంా వ్ర , ఉపాధ్యక్షులు ఆల్తి శ్రీనివాసరావు, కోశాధికారి ముంతా ప్రసాద్ సభ్యులు పాల్గొన్నారు.

శ్రీవేణుగోపాలస్వామి దేవాలయానికి 25గ్రాముల వెండిచెంబును దానం చేసిన భక్తుడు

విశాలాంధ్ర-సీతానగరం: మండల కేంద్రములోని శ్రీవేణుగోపాలస్వామి ఆలయానికి శ్రీకాకుళంకు చెందిన భక్తుడు కోటేశ్వరరావు 25గ్రాముల వెండి చెంబును దానంచేసినట్లు అర్చకులు శ్రీనివాసాచార్యులు తెలిపారు. ఆయనతో పాటు ఆతని కుటుంబ సభ్యులు కూడా పాల్గొని పూజలు చేశారు. ఇదిలా వుండగా ప్రతీ గురువారం పెద్దఎత్తున భక్తులు పాల్గొని ముడుపుల పూజలు నిర్వహించి, తొమ్మిది వారాల ముడుపుల పూజలు పూర్తిచేసిన భక్తులు శనివారం దేవాలయానికి వచ్చి వాటిని తీసుకొని వారి ఇలవేల్పు దైవం వద్దకు తీసుకొని వెళ్లి హుండీలో వేస్తారని అర్చకులు శ్రీనివాసాచార్యులు తెలిపారు. గురువారం, శనివారం స్థానిక ఆలయాల్లో భక్తులతాకిడి గణనీయంగా పెరిగింది. ఏదిఏమైనా ఇటీవల కాలంలో అన్ని వర్గాల్లో, అన్ని వయసుల వ్యక్తుల్లో భక్తి భావం, ఆధ్యాత్మికత పెరగడం స్పష్టంగా కనిపిస్తుంది.

నకిలీ ఎస్టీ ధృవపత్రాల రద్దుపై ప్రత్యేక కమిటీని నియమించి త్వరితగతంగా విచారణ చేపట్టాలి

విశాలాంధ్ర-బెలగాం: పార్వతీపురం మన్యం జిల్లా ఆదివాసీ జెఎసి సమావేశం ఆదివారం స్థానిక బెలగాం గిరిజన సామాజిక భవనంలో జెఎసి ఛైర్మన్ కె. ధర్మారావు అధ్యక్షతన నిర్వహించారు. సమావేశంలో పలు అంశాలపై చర్చించి తీర్మానాలు చేశారు. పీసా చట్టం 7/98 స్వయం పాలన ఉద్దేశిం చిన పీసా కమిటీ ఎన్నికలు జరపవద్దని తే.03.04.2022 దిన గిరిజన సంక్షేమశాఖ డైరెక్టర్ ఇచ్చిన ఆదేశాలు రద్దుచేయుట, కమిటీ ఎన్నికలు జరుపుట గూర్చి, ఎల్.టి.ఆర్ 1/70 చట్టం రద్దు చేయుటకు గిరిజనేతరులు సుప్రీంకోర్టులో వేసిన కేసుపై ప్రభుత్వం కౌంటర్ దాఖలు చేయుట, షెడ్యూల్డ్ ఏరియాలో నాన్ ట్రైబల్స్ కు 1.1/2 సెంటు పొజిషన్ సర్టిఫికేట్ల మంజూరుకు ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాలు సిఎంఓ నోట్ తే.14.06.2022దీ రద్దు చేయుట, కోనేరు రంగారావు కమిటీ జీవో 1191/2007 తే.07.08.2007 దీ అమలు పరుచుట ద్వారా షెడ్యూల్డ్ ఏరియాలో అక్రమ వలసలు నివారణ, జీవో నెం.3 బదులుగా కొత్త రెగ్యులేషన్ మరియు షెడ్యూల్డ్ ప్రాంతాలన్నీ ట్రైబల్ ఎడ్వయిజరీ కమిటీ ద్వారా ప్రత్యేక పరిపాలన యంత్రాంగం ఏర్పాటు, జగనన్న భూహక్కు పథకం షెడ్యూల్డ్ ఏరియాలో 1970 కాకుండా 1959 ప్రామాణికంగా తీసుకొనుట, టిఎసి లో కేవలం ఏడుగురు ఎస్టీ శాసన సభ్యులే కాకుండా మిగిలిన 13మందిని నియమించి టిఎసి బలోపేతం చేసి అవసరమైన చట్టాలు రూపొందించుట, నకిలీ ఎస్టీ ధృవపత్రాల రద్దుపై ప్రత్యేక కమిటీని నియమించి త్వరితగతంగా విచారణతో పాటు తగు చర్యలు గైకొనుట, ఐటిడిఎలో ఉన్న షెడ్యూల్డ్ ఏరియా జాబితా 5వ షెడ్యూల్డ్ ఆర్టికల్ 244 (1)లోని పేరా 6 (2) డి పునర్నిర్వచనం చేస్తూ రాష్ట్రపతి ఆదేశాలు జారీచేయుట, ఎస్టీ రిజర్వుడు నియోజక వర్గాలలో నిజమైన ఎస్టీలకే సీట్లు కేటాయించుట, బోయవాల్మికీలను ఏ ఇతర కులాలను ఎస్టీలో చేర్చకుండా టిఎసి తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపుట, సత్యపాల్, షామీల్ ఆనంద్ కమిటీ రిపోర్టు బహిర్గతం, వాటిని రద్దు చేయుట గూర్చి అజెండాలో తీర్మానాలు చేశారు. కార్యక్రమంలో పార్వతీపురం మన్యం జిల్లా కమిటీ ఆదివాసీ జెఎసి వైస్ చైర్మన్ ఎ. నీలకంఠ, కమిటీ సభ్యులు దుక్క సీతారాం, కె. ఉదయ్, కె. గౌరమ్మ, కె. జయన్న, ఐ. రామకృష్ణ, పి. అప్పన్నదొర, ఎల్ల లోవరాజు, పి. సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

యువత దురఅలవాట్లు పట్ల దూరంగా ఉండాలి

సబ్ ఇన్‌స్పెక్టర్ రవీంద్ర రాజు

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్: యువత దుర అలవాట్లకు దూరంగా ఉండాలని పట్టణ సబ్ ఇన్స్పెక్టర్ రవీంద్ర రాజు అన్నారు. ఈ మధ్య కాలంలో జరుగుతున్న నేరాల ఘూరాలు చెడు కార్యకలాపాలు సైబర్ నేరాలు ఎక్కువగా జరుగుతున్నాయని,ప్రజలు అన్ని విధాలుగా నష్టం పోతున్నారనిచెడు అలవాట్లుకు బానిస అవుతున్నారు. పార్వతీపురం టౌన్ పోలీస్ స్టేషన్ నుండినేరాలు అన్నిటికీ చెక్ పెట్టేందుకు ఒక కార్యక్రమం రూపొందించడం జరిగిందన్నారు.ప్రతీ వారం ఒకటి లేదా రెండు వీడియోలు ప్రజలు రక్షణ కొరకు ఒక ప్రత్యేక మైన దృష్టి పెట్టి ప్రస్తుతం జరుగుతున్న నేరాలు ఏవైతేజరుగుతున్నాయ్యె వాటినిలి మీడియా ద్వారా ప్రజలకు తెలియజేయడం జరుగుతుందన్నారు.అలాగే మహిళా పోలీస్ ద్వారా ప్రజల్లోకి తీసుకు వెళ్లిఅవగాహన కల్పించాలని మా ఉద్దేశం ఇందులో భాగంగా ఆన్ లైన్ ఘరానా మోసాలు ఎక్కువగా జరుగుతున్నాయని వాటి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు.అనుమానాస్పద వ్యక్తులు మీ చుట్టుపక్కల ప్రాంతాల్లో తిరిగినచో అనుమానస్పదమైన వ్యక్తులు మీ చుట్టూ పక్కల అద్దెకు దిగిన లోకల్ పోలీసులకు సమాచారం అందించాలన్నారు.

ఎస్.కోట గ్రంధాలయంలో 'చదవడం మాకిష్టం'

విశాలాంధ్ర-శృంగవరపుకోట: శృంగవరపు కోట శాఖా గ్రంథాలయంలో లైబ్రేరియన్ దామోదర శ్రీధర్ ఆధ్వర్యంలో చదవడం మాకిష్టం కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. ఇందులో భాగంగా విద్యార్థులచే నీతి కథలు చదివించడం.. కథలోని నీతిని చెప్పించడం జరిగినది. అనంతరం విద్యార్థులు క్యారం బోర్డ్, చదరంగం, ఇతర ఆటలతో ఉల్లాసంగా గడిపారు. ఈ సందర్భంగా లైబ్రేరియన్ శ్రీధర్ మాట్లాడుతూ ప్రతి ఒక్క విద్యార్థి క్రమశిక్షణతో చదువుకోవాలని, విద్యతోనే కుటుంబాల అభివృద్ధి సాధ్యమని గుర్తు చేశారు. అలాగే క్రీడల్లో రాణించే విద్యార్థులకు ఉన్నతోద్యోగాల్లో క్రీడా సర్టిఫికెట్లు దోహదపడతాయని సూచించారు.

కొప్పుల వెలమ క్యాలెండర్ ఆవిష్కరించిన వైసీపీ యువజన నేతలు

విశాలాంధ్ర-శృంగవరపుకోట : కొప్పుల వెలమ క్యాలెండర్ ను వైఎస్సార్సీపీ ఎస్.కోట మండల పార్టీ యువజన అధ్యక్షుడు, మండల వెలమ సంఘం ప్రతినిధి అల్లు సుధీర్ బాబు, జిల్లా ప్రధాన కార్యదర్శి అల్లు కిట్టుబాబు, వైఎస్సార్సీపీ నాయకులు శ్రీను, సూర్యారావు, మహాలక్ష్మి నాయుడు, సత్యారావు, కరక వెంకటరమణ, గ్రెడ్డి పైడితల్లి తదితరులు మండలంలోని ధర్మవరం గ్రామంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వెలమ సంఘం ప్రతినిధులు మాట్లాడుతూ కులంలో కష్టమొచ్చిన వారికి అండదండలు అందించేందుకు సంఘ ప్రతినిధులు కృషి చేయాలని కోరారు.

రానున్న ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డిని ఇంటికి పంపించడం ఖాయం

జిల్లా టీడీపీ అధ్యక్షులు కిమిడి

విశాలాంధ్ర-చీపురుపల్లి : వైసీపీ ప్రభుత్వం ఎన్ని కుట్రలు కుతంత్రాలు చేసి ప్రజలను నమ్మించాలని ప్రయత్నించినా రానున్న ఎన్నికల్లో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని ఇంటికి పంపించడం ఖాయమని విజయనగరం జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కిమిడి నాగార్జున అన్నారు. చీపురుపల్లి పట్టణంలోని బెల్లాన వీధి,విజయకాలనీలో భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమాన్ని ఆదివారం సాయంత్రం నిర్వహించారు. పార్టీ నాయకులు ఇంటింటికి వెళ్లి చంద్రబాబునాయుడు ప్రకటించిన హామీలను వివరించి కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాగార్జున మాట్లాడుతూ రాష్ట్రంలో కక్షసాధింపులు, అరాచకాలు, ఆగడాలు ఎక్కువ అయ్యావి అన్నారు. అవినీతి తప్ప అభివృద్ధి ఎక్కడ కనిపించడం లేదన్నారు. వైకాపా ప్రభుత్వ హయాంలో అన్ని వర్గాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. వైసిపి పాలనలో చీపురుపల్లి రెస్కోను పూర్తిగా నిర్వీర్యం చేశారన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు రౌతు కాము నాయుడు,దన్నాన రామచంద్రుడు, గవిడి నాగరాజు, ముల్లు రమణ,అరతి సాహు, వెంప దాపు లక్ష్మి నాయుడు, మీసాల కాశీ,శనపతి శంకరరావు, సప్ప సూరప్పడు, రెడ్డి లక్ష్మణరావు, పొట్నూరు త్రినాథ్, తదితరులు పాల్గొన్నారు.

దేశాన్ని అభివృద్ధిపథంలో నడిపించేందుకు మోడీ నాయకత్వంలో సమష్టి కృషి

చీపురుపల్లి బీజేపీ మండల అధ్యక్షులు ఇప్పిలి నీలకంఠం

విశాలాంధ్ర-చీపురుపల్లి : సంక్షేమ పథకాల ఫలాలను అర్హులందరికి అందించే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న వికసిత భారత్ సంకల్పయాత్రలో భాగంగా ఆదివారం చీపురుపల్లి మండలం పర్ల పేరిపి గ్రామ పంచాయతి లో బీజేపీ చీపురుపల్లి మండలం అధ్యక్షులు ఇప్పిలి నీలకంఠం ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో సమష్టి కృషి జరుగుతుందని..కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న పథకాలను ప్రజలకు వివరిస్తూ.. ముఖ్యంగా కుటుంబంలో ప్రతి ఒక్క లబ్ధిదారులు కు 5కేజీల ఉచిత బియ్యం గురించి, ఉజ్వల ఉచిత గ్యాస్ కనెక్షన్ గురించి, ఆయుష్మాన్ భారత్ హెల్త్ కార్డ్ దేశంలో ఎక్కడ చికిత్స చేసుకున్న 5 లక్షలు మోదీ బీజేపీ ప్రభుత్వం కవరేజ్ గురించి, కేంద్ర ప్రభుత్వం సాయం ఉపాధి హామీ పథకం ద్వారా సచివాలయం నిర్మాణం రైతు భరోసా కేంద్రం గురించి, గ్రామాలు లో భారత్ నిర్మాణ సేవ కేంద్రాలు ద్వారా ఉచిత ప్రాథమిక చికిత్స గురించి, విశ్వకర్మ యోజన లోన్ కుల వృతులుకు గురించి, జన్ ధన్ యోజన అందరికి బ్యాంకు అకౌంట్ లు, జల్ జీవన్ మిషన్ ద్వారా గ్రామాలలో ఉచిత కొళ్లాయి కనెక్షన్, ప్రధాన మంత్రి ఆవాస యోజన నిధులు ప్రతి గ్రామంలో సొంత ఇంటి కల సాకారం చేసిన బీజేపీ ప్రభుత్వం, రైతులు కు కిసాన్ సమ్మాన్ నిధి 6,000, ప్రధానమంత్రి స్వామిత్వ పథకం ద్వారా ఉచిత ఇల్లు రిజిస్ట్రేషన్, వివరిస్తూ ప్రజల నుండి సమాధానాలు రాబెట్టడం ద్వారా అవగాహన కల్పించారు. కార్యక్రమంలో బీజేపీ చీపురుపల్లి అసెంబ్లీ కో కన్వీనర్ మన్నెపూరి శ్రీనివాసరావు, మహిళ మోర్చా నాయుకులు పెందుర్తి లక్ష్మి గారు పర్ల, పేరిపి పంచాయతీ సర్పంచ్ లు మరియు లబ్ధి దారులు పాల్గొన్నారు.

రాజీపేటలోని శంబలనగరి ఆశ్రమాన్ని సందర్శించిన ఆరెస్సెస్ జాతీయ కార్యవర్గ సభ్యులు రాంమాధవ్

విశాలాంధ్ర-శృంగవరపుకోట : ఆర్.ఎస్.ఎస్ జాతీయ కార్యవర్గ సభ్యులు, బీజేపీ నాయకులు రాం మాధవ్ ఎస్.కోట మండలం లోని రాజీపేట గ్రామంలో గల శంబలనగరి ఆశ్రమాన్ని ఆదివారం మధ్యాహ్నం సందర్శించారు. ఆశ్రమ ప్రతినిధులు మల్లికార్జున రావు, మురళీ, కిషోర్, ప్రసాదరావు, వర్మ ఆశ్రమం గురించి వివరించారు. తొమ్మిది అడుగుల గాయత్రీ అమ్మవారిని రాంమాధవ్ దర్శించుకున్నారు. ధ్యానం అమ్మ లక్ష్మీ అమ్మవారి వస్త్రం, ప్రసాదం అందజేశారు. రాంమాధవ్ వెంట భాజపా ఎస్.కోట నియోజకవర్గ నాయకులు సీహెచ్ఆర్కే ప్రసాద్ ఉన్నారు.

విజయనగరం ఆర్టీసీ కి సంక్రాంతి ఆదాయం రూ.60,62,477

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ విజయనగరం జిల్లా పరిదిలో గల విజయ నగరం డిపో, ఎస్.కోట డిపోల సంక్రాంతి సందర్భంగా జిల్లా కేంద్రం నుండి వివిధ జిల్లా కేంద్రాలకు, గ్రామాలకు అదేవిధంగా హైదరాబాద్, విజయవాడ, భీమవరం వంటి ప్రధాన నగరాలకు 283 ప్రత్యేక బస్సులను కేవలం సాధారణ చార్జీలతో నడిపి రూ.60,62,477లను సంపాదించినట్లు విజయ నగరం జిల్లా ప్రజా రవాణా అధికారి సిహెచ్ అప్పలనారాయణ తెలిపారు. ఈ ఆదాయం సాధించినందుకు రెండు డిపోల డిపో మేనేజర్లకు సిబ్బందికి ప్రత్యేక అభినందనలు తెలుపుతున్నామన్నారు. అలాగే శంబర శ్రీ పోల మాంబ అమ్మవారి జాతరకు జిల్లా నుండి 30బస్సులు నడిపి సుమారు 4లక్షల రూపాయలను సంపాదించేమన్నారు. ఈ ఆదాయము రాడానికి సహకరించిన సిబ్బందికి, ప్రయాణీకులకు ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు.

వైయస్సార్ ఆసరా నాలుగో విడత కార్యక్రమం పరిశీలించిన ఎంపీ బెల్లాన

విశాలాంధ్ర-చీపురుపల్లి : నేడు జరగనున్న వైయస్సార్ ఆసరా నాలుగో విడత కార్యక్రమం పనులను ఎంపీ బెల్లాన చంద్రశేఖర్ (పెదబాబు), చీపురుపల్లి మండల వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు ఇప్పిలి అనంతం, మరియు చీపురుపల్లి వెలుగు అధికారులు పరిశీలించారు.

నేడువెంకటగిరిలో టిడ్కోగృహాల సముదాయం ప్రారంభం

విశాలాంధ్ర-పార్వతీపురం: నెల్లూరు జిల్లాలోని వెంకటగిరిలో 1008 గృహ సముదాయాలను సోమవారం సామూహిక గృహ ప్రవేశాలు జరపాలనే దిశగా ప్రారంభోత్సవ ఏర్పాట్లను ముందస్తుగా ఇంజినీరింగ్ అధికారులతో కలిసి ఆదివారం పరిశీలన చేసినట్లు రాష్ట్ర టిడ్కో ఛైర్మన్ జమ్మాన ప్రసన్న కుమార్ తెలిపారు. ఆయన ఫోన్లో విలేకరులతో మాట్లాడారు. మునిసిపల్ శాఖా మంత్రి ఆదిమూలపు సురేష్,శాసన సభ్యులు,జిల్లా మంత్రి,కే నారాయణస్వామి,జిల్లా ఇంచార్జీ మంత్రి రోజా,సమన్వయకర్త, నేదురుమల్లి రాంకుమార్ రెడ్డి ,ఎం పి గురుమూర్తి తదితర ప్రజా ప్రతినిధులు చేతుల మీదుగా సామూహిక గృహ ప్రవేశాల జరిపించడం జరుగుతుందని తెలిపారు.తనతో కూడా పాటు టిడ్కో చీఫ్ ఇంజనీర్ మరియన్న, సూపరింటెండింగ్ ఇంజనీర్ జాన్ సైమన్ రావు,ఎక్జిక్యూటివ్ ఇంజనీర్ శాస్త్రి, డిప్యూటీ ఎక్జిక్యూటివ్ ఇంజనీర్ పార్థ సారధి, కమీషనర్ వెంకటరమణ తదితరులు పాల్గొన్నారని తెలిపారు.

బూత్ కమిటీ సభ్యులు కేంద్ర పథకాలను ప్రజలకు తెలియజేయాలి : నియోజకవర్గ కన్వీనర్ సంజీవి

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్: బూత్ కమిటీ సభ్యులు కేంద్ర ప్రభుత్వం ప్రజల కు అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియజేయాలని పార్వతీపురం నియోజక వర్గం బిజెపి కన్వీనర్ సొంది సంజీవి అన్నారు. బలిజిపేట మండలం వెంగాపురం, వంతరాము గ్రామాలలోబూత్ కమిటీలు వేస్తూ, ప్రజలను కలిసి భారత ప్రధాని నరేంద్ర మోదీ పాలనలో ప్రజలకు అందుతున్న ప్రజా రంజకమైన సంక్షేమ పథకాలను వివరిస్తూ బిజెపి పార్టీ సాధిస్తున్న ఘనమైన చారిత్రాత్మకమైన సంఘటనలు గురించి బాల రామ ప్రాణ ప్రతిష్ట కార్యక్రమం, భారత దేశ సాంకేతిక విజ్ఞాననైపుణ్య తను చాటి చెప్పే చంద్రయాన్-3 విజయవంతం మొదలగు అంశంలను వివరించారు.ఈ కార్యక్రమంలో భూపతి రావు సీతానగరం మండల అధ్యక్షులు బాలుయాదవ్, మర్రాపు.విజయ్ పాల్గొన్నారు.

ఇంటర్ పరీక్షలకు ఫీజు కట్టని విద్యార్థులకు తత్కాల్ స్కీం వర్తింపు

విశాలాంధ్ర-బెలగాం: 2024 మార్చి నెలలో జరగబోవు ఇంటర్ పబ్లిక్ పరీక్షలకు ఇంకా ఫీజు కట్టకుండా మిగిలిపోయిన విద్యార్థుల నుంచి గతంలో మొదటి లేదా 2వ సంవత్సరం ఫెయిలైన విద్యార్థుల నుంచి తత్కాల్ స్కీం ద్వారా రూ.3000 అపరాధ రుసుంతో ఫీజులు చెల్లించడానికి ఈనెల 29వ తేదీ వరకు ఇంటర్మీడియట్ బోర్డు అవకాశం ఇవ్వడం జరిగిందని, ఈ అవకాశాన్ని ఇంకా ఫీజు కట్టని విద్యార్థులు వినియోగించుకోవాలని ఇంటర్మీడియట్ బోర్డ్ సెక్రటరీ సౌరబ్ గౌర్ తరపున పార్వతీపురం మన్యం జిల్లా పబ్లిక్ పరీక్షల కమిటీ ఒక ప్రకటనలో తెలిపింది.

జాయింట్ కలెక్టర్ గోవిందరావుకు బదిలీ

నూతన జేసీగా అంబేద్కర్

బిఆర్ అంబేద్కర్

విశాలాంధ్ర-పార్వతీపురం: పార్వతీపురం మన్యం జిల్లా జాయింట్ కలెక్టర్ ఆర్ గోవిందరావుకు బదిలీ చేస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సాధారణ పరిపాలన విభాగం అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు.ఆయనను సర్వే సెటిల్ మెంట్ అండ్ లాండ్ రికార్డుల అడిషనల్ డైరెక్టర్ గా నియమిస్తూ ఈ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. పార్వతీపురం జిల్లా జాయింట్ కలెక్టర్ గా రాష్ట్ర విపత్తుల నివారణ సంస్థ డైరెక్టర్ గా ఉన్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ను నియమిస్తూ ఉత్తర్వులు జారీచేశారు. ఆయన గతంలో పార్వతీపురం ఆర్డీఓగా, ఐటిడిఏ పిఓగా కూడా పనిచేశారు.

అప్పయ్యపేటలో ఘనంగా జరిగిన జయహో బీసి సదస్సు

బిసిల అభ్యున్నతి టీడీపీతోనేసాధ్యం

బీసి కులాలను అన్నివిధాలా విస్మరించిన ప్రభుత్వం వైసీపీ

రానున్నఎన్నికల్లో టీడీపీ విజయం తథ్యం

విశాలాంధ్ర-సీతానగరం: బిసిల అభ్యున్నతికి, బిసిలకు పెద్ద ఎత్తున సంక్షేమ పథకాలను అందజేసిన ఘనత టీడీపీ ప్రభుత్వానికే దక్కుతుందని, అంతా కలిసికట్టుగా ఉండి కష్టపడి పనిచేసి రానున్న రెండునెలలలో జరగునున్న ఎన్నికల్లో టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడును ముఖ్యమంత్రిగా చేసేందుకు సిద్ధంగా ఉండాలని నియోజకవర్గ ఇంచార్జి బోనెల విజయ్‌చంద్ర, మండలంలోని బిసి నాయకులు పిలుపు నిచ్చారు.అవకాశం కల్పిస్తే నియోజక వర్గ అభివృద్ధికి ఎనలేనికృషిచేస్తానని చెప్పారు.ఆదివారం సాయంత్రం మండలంలోని అప్పయ్యపేట బేబీనాయన గెస్టు హౌస్ ప్రాంగణంలో జయహో బిసి సదస్సును నిర్వహించారు. ఈ సదస్సులో పలువురు బిసి నాయకులు, కులసం ఘాల నాయకులు మాట్లాడుతూ వైఎస్సార్సీ పీ ప్రభుత్వం బిసిలను అన్ని విధాలా అణగదొక్కిందన్నారు. రానున్న ఎన్నికల్లో అంతా కలిసికట్టుగా పనిచేసి టీడీపీ గెలుపుకోసం సైనికుల వలే పనిచేయాలని తెలిపారు. నియోజక వర్గంలోని మూడు మండలాల పరిధిలో నిర్వహించిన జయహో బిసి కార్యక్రమాలకు అనూహ్య స్పందన వచ్చిందని టీడీపీ నియోజక వర్గ ఇంచార్జి విజయ్ చంద్ర తెలిపారు.పేద బడుగు బలహీన వర్గాల ప్రజలఅభ్యున్నతి టీడీపీ ప్రభుత్వ హయాంలోనే జరిగిందన్నారు. మహిళలకు టీడీపీ అమలు చేయనున్న మినీ మ్యానిఫెస్టు పథకాల గూర్చి వివరించారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు రౌతు వేణుగోపాల నాయుడు,బోను దేవీచంద్రమౌళి, గొట్టాపు వెంకటనాయుడు, పోలసత్యనారాయణ, దామినేని భానుప్రసాద్, బార్నాల సీతారాం, పెంటసత్యం నాయుడు,రెడ్డి సింహాచలంనాయుడు, బొమ్మినాయిని లక్ష్మణ, బుడితి శ్రీను, సబ్బాన శ్రీను, తేరేజమ్మగరికయ్య, బలగ శ్రీనివాసరావు, గొట్టాపు అప్పారావు, మూడడ్ల వెంకటనాయుడు, కొట్నాన రామక్రిష్ణనాయుడు,పైల నాగభూషణరావు, భాస్కరరావు, సూర్యనారాయణ, పైడిపునాయుడు, రామారావు,దాసరి శివున్నాయుడు, పారినాయుడు, రమేష్, సురేశ్, మర్రాపు యోగేశ్వరరావు, కర్రిశంకరరావు, నీరస జ్యోతి, జక్కుపకీరునాయుడు, తేలు తిరుపతి రావు, మజ్జాపు సత్యనారాయణ, వంజరాపు గుంపస్వామి, శ్రీరాములు, ధనంజయ, పెంటఉమా, నక్కతోట సతీష్, రెళ్ళ ప్రసాద్, ఎంగొరు, నక్క శంకరరావు, బెల్లాన సత్యం, పడాల తిరుపతినాయుడు, అల్లు రమేష్, కొల్లి సురేష్, బీమశంకర్, నీరస జ్యోతి, సబ్బాన జగన్నాధం, మర్రాపు శంకరరావు, ముప్పాల సాయికుమార్, చింతాడ సత్యనారాయణ, మర్రాపు సతీష్, గోర్లి శంకరరావు, సబ్బాన గోపాల్, ఎగోటి సూర్యనారాయణ, మరడ గౌరునాయుడు , అంబటి కల్యాణి, గోర్లి పార్వతి తదితరులు పెద్దఎత్తున పాల్గొన్నారు. ఇదిలా ఉండగా బలిజిపేట మండలంలో కూడా ఆదివారం ఉదయం జయహో బిసి సదస్సు ఘనంగా నిర్వహించినట్లు మండల టీడీపీ అధ్యక్షుడు పెంకి వేణుగోపాలనాయుడు, మాజీ ఎంపిపి పార్వతిలు తెలిపారు.

ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి కాంగ్రెస్ తోనే సాధ్యం

- షర్మిలమ్మతో పార్టీ కి పూర్వవైభవం
- డిసిసి అధ్యక్షుడు నిమ్మక సింహాచలం

విశాలాంధ్ర-కురుపాం: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం తోనే సాధ్యం అని మోసపూరిత బిజేపి, వైసీపీ లతో కాదని, ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆంధ్రప్రదేశ్ ను ఏం అభివృద్ధి చేశారని మళ్ళీ ఎన్నికలు కు సిద్ధం అంటూ సభలు నిర్వహిస్తున్నారని మన్యం జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు నిమ్మక సింహాచలం ఎద్దేవా చేశారు.ఆదివారం స్థానిక రావాలి కూడలి లో వైఎస్సార్ విగ్రహం వద్ద విలేకరులతో సమావేశం నిర్వహించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ బిజేపి, వైసీపీ తోడు దొంగలని రాష్ట్ర అభివృద్ధికి ఇచ్చిన హామీలను అమలు చేయలేదని దాని మీద ప్రశ్నించే ధైర్యం ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి లేదని అన్నారు.రాష్ట్రంలో అభివృద్ధి శూన్యం అన్నారు.గతంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పరిపాలన లో ప్రజలు ఎంతో ఆనందంగా ఉండే వారని ఇప్పుడు కష్టాలు పడుతున్నారని అన్నారు.ఎస్సీఎస్టీ సబ్ ప్లాన్ నిధులు తో అమలు చేసే 27పథకాలు జగన్మోహన్ రెడ్డి రద్దు చేసి నవరత్నాలు కు మళ్ళించి దగా చేశారని మండిపడ్డారు.రాష్ట్రంలో గిరిజన ప్రాంతాల్లో గల అరకు పార్లమెంటు లో ఏడు నియోజకవర్గాల్లో వైఎస్సార్ కాంగ్రెస్ ఈ ఎన్నికలు లో ఓటమి తప్పదని హెచ్చరించారు.కురుపాం నియోజకవర్గంలో కూడా దీర్ఘకాలిక సమస్యలు పూర్ణపాడు..లాబేసు వంతెన, గుమ్మడి గెడ్డ రిజర్వాయర్, వట్టి గెడ్డ అనుసంధానం, ఇంకా రహదారి లేకుండా గిరి శిఖరగ్రామాలు ఇంకెన్నో యధాతథంగా ఉన్నాయని ఏ మొహం పెట్టుకొని ఎమ్మెల్యే పాముల పుష్పశ్రీవాణి ఎన్నికలు కు సిద్ధం అవుతున్నారని ప్రశ్నించారు.పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ పూర్వ వైభవం పొందనుందని అన్నారు.ఈకార్యక్రమంలో ఐదు మండలాల కార్యదర్శి లు , మాజీ సర్పంచ్ లక్ష్మయ్య , కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆశాజ్యోతి ఆశ్రమం సేవలు వెలవకట్టలేనివి

శాసనసభ్యులు జోగారావు

విశాలాంధ్ర-బెలగాం: ఆశాజ్యోతి ఆశ్రమం సేవలు వెలకట్టలేనివని ఎమ్మెల్యే అలజంగి జోగారావు అన్నారు. జిల్లా కేంద్రంలో గల కొత్తవలస ప్రాంతంలో నెలకొల్పిన ఆశ జ్యోతి ఆశ్రమం వార్షిక సమావేశంలో ముఖ్య అతిథిగా ఆయన పాల్గొన్నారు. ఆశ్రమంలో అనాథ పిల్లలకు నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులలో కలిసి ఆశ్రమంలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొని చిన్న పిల్లలు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలను వీక్షించే వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆశ జ్యోతి ఆశ్రమానికి బారి విరాళాలు అందించిన దాతలను ఒక్కొక్కరిగా ఎమ్మెల్యే సమక్షంలో సభ్యులందరి కలిసి ఘనంగా సత్కరించి గౌరవించడం జరిగినది. అలానే ఈ కార్యక్రమానికి ముందుగా తమ ఆశ్రమంలో ఉండి చదువు కుంటున్నటువంటి విద్యార్థి బిడ్డిక జీవన్ కుమార్ ఇస్రో సంస్థ ఆధ్వర్యంలో జాతీయ స్థాయిలో జరిగిన క్విజ్ పోటీలో పాల్గొని ద్వితీయ స్థానం సాధించిన శుభ సందర్భంగా నేడు అందరూ ఘనంగా సత్కరించి సన్మానించగా ఆ విద్యార్థిని ప్రోత్సహిస్తూ ఎమ్మెల్యే 5000 రూపాయలు ఆర్థిక ప్రోత్సాహకాన్ని అందజేసారు. గత రెండు దశాబ్దాల కాలంగా అనేకమంది విద్యార్థులకు, సమాజానికి సేవ చేస్తున్న ఆశాజ్యోతి ఆశ్రమం సేవలు విలువ కట్టలేనివని, ఈ ఆశ్రమం కోసం ఎంతోమంది స్వచ్ఛందంగా ముందుకు వచ్చి తమ అమూల్యమైన సహాయాన్ని అందిస్తుండటం నిజంగా గొప్ప విషయమని అలానే ఈ ట్రస్ట్ మునుముందు కూడా మరెన్నో కార్యక్రమాలను దిగ్విజయంగా నిర్వహించడంతో పాటు భవిష్యత్ కాలంలో గొప్ప స్థాయికి చేరుకొని సేవలను మరింత విస్తృతం చేసేలా ఎదగాలని తాను కోరుకుంటున్నాను తెలుపుతూ ఆశ్రమం సభ్యులు కోరిక మేరకు తప్పక రోడ్డు మార్గం వేసేందుకు కృషి చేయడం జరుగుతుందని ఎమ్మెల్యే తెలిపారు.ఈ కార్యక్రమంలో ట్రస్ట్ కార్యవర్గ ప్రెసిడెంట్ జగదీష్, సెక్రెటరీ జల్లు వినయ్, ట్రస్టు సభ్యులు, పలువురు ప్రముఖులు, పెద్దలు, పార్టీ పట్టణ అధ్యక్షులు కొండపల్లి బాలకృష్ణ, విద్యార్థులు, ట్రస్టు దాతలు తదితరులు అంతా పాల్గొన్నారు.

వైభవంగా ముత్యాలమ్మ, పరదేశమ్మ అమ్మవార్ల తీర్థ మహోత్సవం

పోటాపోటీగా సాగిన సంగిడి రాళ్ల పోటీలు.
ఉత్కంఠ భరితంగా జరిగిన పురుషుల కబడ్డీ పోటీలు
ఉల్లాసభరితంగా సాగిన టైర్బండ్ల పరుగు పోటీలు

విశాలాంధ్ర-వేపాడ : మండల కేంద్రం వేపాడలో ఆదివారం గ్రామ దేవతలు ముత్యాలమ్మ పరదేశమ్మ అమ్మవార్ల తీర్థ మహోత్సవం అత్యంత వైభవంగా సాగింది. తీర్థ మహోత్సవాన్ని పురస్కరించుకొని వేపాడ, వల్లంపూడి,బక్కు నాయుడుపేట,రాయుడుపేట, దబ్బి రాజుపేట,ఆకుల సీతంపేట,చామలా పల్లి, తదితర గ్రామాల ప్రజలు వేలాదిగా తరలివచ్చి అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించుకోవడంతో పాటు మొక్కుబడులను చెల్లించుకున్నారు.తీర్థ మహోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వాహకులు ఏర్పాటుచేసిన టైర్ బండ్ల పరుగు పోటీలు ఉల్లాసంగా సాగాయి.అలాగే జిల్లాస్థాయిలో నిర్వహించిన కబడ్డీ పోటీలు హెరాహెరీగా సాగాయి.ఈ పోటీల్లో సుమారు 30 జట్లు పాల్గొనగా అన్ని జట్లు నువ్వా నేనా అన్న రీతిలో ఆడి తమ సత్తా చాటుకున్నారు. విజేతలుగా నిలిచిన జట్లకు నిర్వాహకులు నగదు బహుమతులను అందజేసి సత్కరించారు అలాగే భారీ స్థాయిలో నిర్వహించిన సంగిడి రాళ్ల పోటీలో విజయనగరం విశాఖపట్నం జిల్లాలకు చెందిన పలు ప్రాంతాల నుండి సుమారు 15 మంది వస్తాదు హాజరుకాగా 20 కేజీల నుండి 160 కేజీల రాళ్లను ఏర్పాటు చేయగా వస్తాదుల తమ సత్తా మేరకు రాళ్లను ఇసురు,తీత, పోటు, విభాగాలలో తమ నైపుణ్యతను చాటుకున్నారు. అందరికన్నా ఉత్తరాంధ్ర సంగిడీరాల పోటీలో ప్రతిభ కనబరిచి జాతీయస్థాయి వెయిట్ లిఫ్టర్ గా పేరుందిన పాలూరి వెంకటేష్ 160 కేజీల సంగిడి రాయని ఎత్తి తీత విభాగంలో తన ప్రతిభను కనబరిచి అందరి మన్ననలను అందుకున్నాడు.ఈ పోటీలకు న్యాయ నిర్ణయితలుగా మాజీ వస్తాదులు ఆర్లి రాము, హనుమంతు సన్యాసిరావు, సుంకరి సత్యం,వారాధి నరసి బాబు,ఈగల అప్పారావులు, తీత,పోటు,ఇసురులో మొదటి, రెండవ,మూడవ,స్థానాలను గుర్తించి వారికి నగదు బహుమతులను అందజేసి సత్కరించారు.అలాగే రంగవల్లిలా పోటీలు, పురుషుల పరుగు పోటీలు నిర్వహించి విజేతలకు నిర్వాహకులు నగదు బహుమతులను అందజేశారు. అదేవిధంగా అమ్మవారి తీర్థ మహోత్సవాన్ని పరిశీలించుకొని ఏర్పాటు చేసిన డాన్స్ బేబీ డాన్స్ కార్యక్రమం యువతను ఉర్రూతలూగించింది.

వైకాపాలో దళితులకు తీరని అన్యాయం

నియోజకవర్గ ఇంచార్జ్ పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి రాజు

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : విజయనగరం నియోజకవర్గం ఎస్సి మరియు ఎస్టీ సోదరుల ఆత్మీయ సమావేశం ఆదివారం పార్టీ కార్యాలయం అశోక్ బంగ్లాలో నిర్వహించడం జరిగింది. ఈ సమావేశమునకు ముఖ్యఅతిథిగా నియోజకవర్గ ఇంచార్జ్ పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి రాజు హాజరైనారు. ఈ సందర్భంగా సమావేశంలో మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వంలో దళితులు తీరని అన్యాయానికి గురయ్యారని, ఎస్సీలకు అందాల్సిన పథకాలన్నింటినీ రద్దు చేశారన్నారు, బెస్ట్ అవైలబుల్ స్కూల్ సీట్స్ రద్దు చేసి, విదేశీ విద్యకు అంబేద్కర్ గారి పేరు తీసి ఆయనను అవమానపరచడం జరిగిందన్నారు, అలాగే ఎస్సి సబ్ ప్లాన్ నిధులకు దారి మళ్లించి ఎస్సైలకు అన్యాయం చేసిన ఘనత వైసీపీకి దక్కిందన్నారు. అదేవిధంగా వైకాపా ప్రభుత్వం వచ్చిన నాటి నుండి ఎస్సీలపై దాడులు, హత్యలు, అత్యాచారాలు విపరీతంగా పెరిగినప్పటికీ ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవడంలో విఫలం చెందిందన్నారు. రాబోయే రోజుల్లో తెలుగుదేశం ప్రభుత్వం రావడానికి అన్ని విధాలుగా మీరందరు సహకారం అందించాలని, నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయితేనే దళిత, గిరిజన వర్గాలు అభివృద్ధి చెందుతాయని తెలియజేసారు.ఈ సమావేశంలో రాష్ట్ర ఎస్సి సెల్ ఉపాధ్యక్షులు మామిడి రవిశంకర్, నియోజకవర్గ ఎస్సి సెల్ అధ్యక్షులు గొండేలా ప్రకాష్, పట్టాన ఎస్సి, ఎస్టీ సెల్ అధ్యక్షులు కంచుబారికి పైడిరాజు, ఎస్సి సెల్ నాయకులు దాన రాంబాబు, దేవరపల్లి రాంపైడి, గొంప ఆనంద్, కురూపా లక్ష్మణరావు, సూరంపల్లి శంకరరావు, ఉప్పాడ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

విజయనగర కీర్తిని అంతర్జాతీయస్థాయిలో నిలిపిన మహోన్నత వ్యక్తి కోడి రామ్మూర్తి

డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : బల ప్రదర్శన ద్వారా విజయనగర కీర్తిని అంతర్జాతీయ స్థాయిలో నిలిపిన మహోన్నత వ్యక్తి కలియుగ భీమ కోడి రామమూర్తి నాయుడు అని డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి కొనియాడారు. ఈరోజు కోడి రామ్మూర్తి ఆరాధన ఉత్సవాలలో భాగంగా కోడి రామ్మూర్తి వ్యాయామశాల జంక్షన్లో ఆయన నిలువెత్తు విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన ఆరాధన ఉత్సవాల సమావేశంలో జ్యోతి ప్రజ్వలన చేసిన అనంతరం కోడి రామ్మూర్తి విశిష్టతలను కోలగట్ల వివరించారు. ప్రపంచంలోని అత్యంత బలశాలిగా, కలియుగ భీముడిగా పేరుగాంచిన కోడి రామమూర్తి నాయుడు వ్యాయామ ప్రక్రియలు భావితరానికి ఆదర్శంగా నిలవాలన్నారు. ఆయన విగ్రహాన్ని ప్రారంభించడం ఆనందంగా ఉందన్నారు. విజయనగరంలో కోడి రామ్మూర్తి వ్యాయామశాల అతి ప్రాచీనమైనదని అన్నారు. ఆధునిక పరికరాలతో ఎన్నో ప్రైవేటు వ్యాయామశాలలు నెలకొల్పినప్పటికీ కోడి రామ్మూర్తి వ్యాయామశాలకు ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు. ఇక్కడ తర్ఫీదు పొందిన ఎంతోమంది జాతీయ అంతర్జాతీయ స్థాయిలో బహుమతులను గెలుచుకున్న ఘనత ఉందన్నారు. మూడు టన్నుల రోడ్డు రోలర్ను చాతిపై ఎత్తుకున్న బలశాలిగా పెద్ది లక్ష్మీనారాయణ మూర్తి పేరుగాంచారన్నారు. ఆనాడు అప్పసాని అప్పన్న దొర ఈ వ్యాయామశాలను అభివృద్ధి చేశారని తర్వాత కాలంలో మరమ్మతులకు గురైన పరిస్థితిలో ఈమధ్య 16 లక్షల రూపాయలతో వ్యాయామశాలలో మరమ్మతులు చేయించామన్నారు. 28 లక్షల రూపాయలతో ఇండోర్ స్టేడియం ను అభివృద్ధి చేశామన్నారు. ప్రకాశం పార్క్ శిధిలావస్థకు చేరుకోవడంతో కోటి రూపాయల నిధులు వెచ్చించి రాష్ట్రంలోనే తొలి మహిళా పార్కుగా తీర్చిదిద్దామన్నారు. నెహ్రూ పార్కును చిల్డ్రన్స్ పార్క్ గా తీర్చిదిద్దుతున్నామన్నారు. నగరంలోని ప్రధాన జంక్షన్లో వివిధ విగ్రహాలు ఏర్పాటు చేస్తున్న నేపథ్యంలో వ్యాయామశాల ప్రాంతంలో కోడి రామమూర్తి విగ్రహాన్ని కూడా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. వ్యాయామ ప్రక్రియ ద్వారా శారీరిక మానసిక ఉల్లాసంతో పాటు ఉద్యోగ ఉపాధి అవకాశాలలో కూడా రిజర్వేషన్లు పొందే అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మేయర్ విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్లు కోలగట్ల శ్రావణి, లయ యాదవ్, వైసిపి నగర అధ్యక్షుడు ఆసపు వేణు, వ్యాయామ సమాజం అధ్యక్షురాలు పెనుమజ్జి విజయలక్ష్మి, కార్యదర్శి పెద్ది లక్ష్మీనారాయణ, పివి నరసింహారాజు, రంగారావు దొర, రాష్ట్ర పరిశ్రమల అభివృద్ధి మండలి డైరెక్టర్ బంగారనాయుడు, వివిధ డివిజన్ల కార్పొరేటర్లు పాల్గొన్నారు.

నడిమికెళ్ళలో జగనన్న ఆరోగ్య సురక్ష

విశాలాంధ్ర- పార్వతీ పురం: రెండో విడత జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం జిల్లాలోని వీరఘట్టం మండలం నడిమి కెళ్ళలో శనివారం జరిగింది. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎం జగన్నాథరావు సందర్శన చేశారు. ఈ శిబిరం ద్వారా 2799మందికి తనిఖీలు నిర్వహించామన్నారు. 1355స్పెషలిష్టు వైద్యులు చూడగా,1444 మందిని సాదారణ వైద్యులు చూసారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల,సచివాలయం అధికారులు, ప్రజా ప్రతినిధులు,వైద్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నగుళ్ళు గ్రామంలో మంచినీరు ట్యాంకు నీరు కలుషితాన్ని నివారించాలి

మండల, జిల్లా అధికారులకు సీపీఎం, గ్రామకమిటీ విన్నపం

విశాలాంధ్ర-మక్కువ : మండలం లో జనవరి 28న గ్రామ శాఖ మీటింగ్ మక్కువ మండలం నగుళ్ళు గ్రామంలో జరిగింది రక్షిత మంచి నీరు నిర్మాణం జరిగింది.దీనిలో మురుగునీరు కలుషితమవుతున్నది. నీరు ఎక్కి నపుడు కోలాయికినీరు దిగినప్పుడు నిల్వ, కలుషిత నీరు ట్యాంక్ లో కి వెళుతుంది. గ్రామంలో ప్రజలు రోగాలకు కారణం అవుతున్న ట్యాంకు పరిసరాలను క్లీన్ చేసి ట్యాంకును శుభ్రం చేయాలని, నీరు లేకుండా మట్టి వేసి ఎత్తు చేయాలని గతంలో సచివాలయ అధికా రులకు వినతి పత్రం ఇచ్చిన ప్రయోజనం లేకపోయింది నా జిల్లా అధికారులు కలుగజేసుకొని ప్రజలకు రక్షిత నీరు అందించి ఆరోగ్యాన్ని కాపాడాలని పార్టీ గ్రామ శాఖ సభ్యులు, ఓటిక. నాగేశ్వరరావు, టీ ప్రభాకర్ ఓ రాజారావు ఎం రాజారావు ఎం లక్ష్మణ్, పి సన్యాసిరావు లు,పరిశీలన చేసి తెలిపారు, కలెక్టర్ పిఓ ఎం డి లకు సంతకాలు సేకరించి వినతి పత్రం ఇవ్వాలని పార్టీ శాఖ తీర్మానం చేసింది. సమస్య పరిష్కారం కానిచో ఆందోళన పోరాటం చేపట్టడం జరుగుతుందని సిపిఎం మండల కన్వీనర్ టీ ప్రభాకర్ తెలిపారు.

ఎస్.టి. కమీషన్ ఛైర్మన్ కు పలువురు ప్రముఖుల పరామర్శ

విశాలాంధ్ర-విజయనగరం : రాష్ట్ర ఎస్.టి. కమిషన్ చైర్మన్ డా.డి.వి.జి. శంకర రావు మాతృమూర్తి మంగమ్మ ఇటీవల మృతి చెందిన నేపథ్యంలో పలువురు ప్రముఖులు ఆయనను నగరంలోని ఆయన క్యాంపు కార్యాలయంలో ఆదివారం పరామర్శించారు. ఏం.ఎల్.సి. రఘు వర్మ, సాలూరు మాజీ ఎమ్మెల్యే భంజ్ దేవ్ తదితరులు పరామర్శించి తమ సంతాపం తెలిపారు. వారి తల్లి చిత్రపటానికి నివాళులు అర్పించారు.

శ్రీవేణుగోపాలస్వామి దేవాలయానికి 25 గ్రాముల వెండిచెంబును దానం చేసిన భక్తుడు

విశాలాంధ్ర-సీతానగరం: మండల కేంద్రంలోని శ్రీవేణుగోపాలస్వామి ఆలయానికి శ్రీకాకుళంకు చెందిన భక్తుడు కోటేశ్వరరావు 25గ్రాముల వెండి చెంబును దానం చేసినట్లు అర్చకులు శ్రీనివాసాచార్యులు తెలిపారు. ఆయనతో పాటు ఆతని కుటుంబ సభ్యులు కూడా పాల్గొని పూజలు చేశారు. ఇదిలా వుండగా ప్రతీ గురువారం పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని ముడుపుల పూజలు నిర్వహించి, తొమ్మిది వారాల ముడుపుల పూజలు పూర్తిచేసిన భక్తులు శనివారం దేవాలయానికి వచ్చి వాటిని తీసుకొని వారి ఇలవేల్పు దైవం వద్దకు తీసుకొని వెళ్లి హుండీలో వేస్తారని అర్చకులు శ్రీనివాసాచార్యులు తెలిపారు.గురువారం,శనివారం స్థానిక ఆలయాల్లో భక్తులతాకిడి గణనీయంగా పెరిగింది.

పదవీ విరమణ చేసిన అర్ధశాస్త్ర లెక్చరర్ సూర్యకాంతం మృతి

సంతాపం వ్యక్తం చేసిన పార్వతీపురం పురప్రముఖులు

విశాలాంధ్ర-పార్వతీపురం: పార్వతీ పురం డివిజన్ కేంద్రంకు చెందిన పలు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అర్థశాస్త్ర ఉపన్యాసకులుగా సుదీర్ఘ కాలం పనిచేసి పదవీ విరమణ చేసిన సూర్యకాంతం ఆదివారం మృతి చెందారు. ఆమె ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు.గత ఏడాది ఆమె భర్త పదవీ విరమణ చేసిన హెడ్ మాస్టర్ గంట రామరావు మృతిచెందిన తరువాత ఆమె ధైర్యాన్ని కోల్పోయారు.సూర్య కాంతం, ఆమె భర్తలు పార్వతీపురం ప్రాంతంలో విద్యా రంగానికి విశేష సేవలు అందించారు. ఎంతో మంది విద్యార్థులను ఉత్తమ విద్యార్థులుగా, ఎంతో మంది విద్యార్థులను ఉద్యోగస్తులుగా తయారు చేయడంలో వారి కృషి ఎనలేనిది.మృతి చెందిన సూర్యకాంతం ఏపీఎన్జీవో అధ్యక్షుడు జి వి ఆర్ ఎస్ కిషోర్ తల్లి కావడం గమనార్హం. ఆమె మృతదేహాన్ని ఎమ్మెల్యే జోగారావు, మాజీ ఎమ్మెల్సీ జగదీష్, మాజీ ఎమ్మెల్యే బొబ్బిలి చిరంజీవులు, అన్ని పార్టీల ప్రముఖులు,అధికారులు, ఉద్యోగులు,నాయకులు తదితరులు సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఆమె పిల్లలను పరామర్శించి ఓదార్చారు. ...

రోడ్డు ప్రమాదం లో జూనియర్ లెక్చరర్ మృతి

విశాలాంధ్ర- కురుపాం: ఏజెన్సీ ముఖద్వారం మూలిగూడ జంక్షన్ వద్ద ఆదివారం సాయంత్రం స్కూటర్ అదుపు తప్పి జరిగిన ప్రమాదం వ్యక్తి అక్కడికక్కడే మరణించారు. కురుపాం ఎస్ ఐ షణ్ముఖ రావు అందించిన వివరాల ప్రకారం చినమేరంగి గ్రామానికి చెందిన ముదిలి.మురళీ క్రృష్ణ(50) ప్రభుత్వ జూనియర్ కళాశాల లో కాంట్రాక్టు లెక్చరర్ గా పనిచేస్తున్నారు.ఆదివారం ఆయన గుమ్మ లక్ష్మి పురం వెళ్లి తిరిగి వస్తుండగా మూలిగూడ జంక్షన్ చెక్ గేట్ సమీపంలో స్పీడ్ బ్రేకర్ వద్ద వాహనం అదుపు తప్పి జరిగిన ప్రమాదం లో మృతి చెందారని తెలిపారు.కేసు నమోదు చేసి పోస్ట్ మార్టం నిమిత్తం మృతదేహంను గుమ్మ లక్ష్మి పురం సామాజిక ఆరోగ్య కేంద్రంనాకు తరలిస్తున్న పంతులు తెలిపారు.

జెసికి బదిలీ

విశాలాంధ్ర-విజయనగరం : విజయనగరం జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్ కు విశాఖపట్నం జెసిగా బదిలీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఆయన స్థానంలో అల్లూరి జిల్లా జెసి కె కార్తీక్ రానున్నారు.